# తరంగాలు

## రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

15 ఆగస్టు 2025

సంపుటి : 361

సంచిక : 2

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# న్యూ ఇండియా థీమ్


## అదిరిపోయేలా పంద్రాగస్టు వేడుకలు

- ఎర్రకోటపై జాతీయ పతాకావిష్కరణ చేయనున్న ప్రధాని
- ఆపరేషన్ సింధూర్ పేరుతో దేశవ్యాప్తంగా ఆర్మీ ప్రదర్శనలు
- ఈ వేడుకలకు 5000 మంది అతిథులకు ఆహ్వానం
- అభివృద్ధి పథంలో భారత థీమ్ తో శకటాల ప్రదర్శన

**న్యూఢిల్లీ,**

ఈ ఏడాది స్వాతంత్ర దినోత్సవం స్పెషల్ కానుంది. మొదటిసారిగా భారత సైన్యం నేవి వైమాని దళం కోస్ట్ గార్డ్, ఇతర పార మిలిటరీ విభాగాలు, వివిధ పోలీస్ దళాలు అస్సాం రైఫిల్స్ సిబ్బంది, బ్యాండ్లు దేశవ్యాప్తంగా 96 నగరాల్లో సంగీత ప్రదర్శనలు ఇవ్వబోతున్నాయి. ఈ బ్యాండ్ల సంగీతం దేశ బలం, ఐక్యతను చాటి చెప్పబోతున్నాయి. ఇక ఢిల్లీలోని ఇండియా గేట్ , కర్తవ్యా పథ్, విజయ్ చౌక్, పురాణ ఖిల నిజముద్దీన్ , న్యూఢిల్లీ రైల్వేస్టేషన్లో వంటి ఐకానిక్ ప్రదేశాలు ఈ వేడుకలతో కళకళలాడునున్నాయి

-మిగతా 2 లో



## కిష్త్‌వార్‌లో క్లౌడ్ బరస్ట్..

- జలవిలయానికి 46 మంది బలి..!
- 167మందిని కాపాడిన సహాయక సిబ్బంది
- వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడి
- మరణాల సంఖ్య కూడా పెరిగే ప్రమాదం

**శ్రీనగర్,**

జమ్మూకశ్మీర్ లోని చోసిటీలో గురువారం చోటుచేసుకున్న భారీ క్లౌడ్‌బరస్ట్ పెను విషాదం నింపింది. మృతుల సంఖ్య అంతకంతకూ పెరిగే అవకాశంఉందని భావిస్తున్నారు. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో జరిగిన విషాదంలో ఇప్పటివరకు 46 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండటంతో.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు- సమాచారం. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి 167 మందిని కాపాడగా.. వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు- అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు

-మిగతా 2 లో

## వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

### సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల



- తక్షణ సహాయ చర్యలకు సింద్ధం కావాలి
- సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,**

వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు- తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు.

-మిగతా 2 లో

## సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లిగంజ్ భేటీ



**హైదరాబాద్,**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ప్రముఖ కవి అందెశ్రీ, గాయకుడు రాహుల్ సిప్లింగంజ్‌లు వేర్వేరుగా కలిశారు. కేవలం మర్యాదపూర్వకంగానే కవి అందెశ్రీ,సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌లు కలిశారు. వీరికి శాలువా కప్పి సిఎం అభినందించారు. ఇటీవల రాహుల్‌కు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అలాగే అందెశ్రీ గీతం తెలంగాణ గీతంగా అలరారుతోంది.

## పాక్ భారత్ స్ట్రాంగ్ వార్నింగ్



- పాక్ నేతలు, అధికారుల ప్రేలాపనలు..!
- తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించిన భారత్..!

**న్యూఢిల్లీ,**

భారత్‌పై విషం కక్కుతూ అడ్డగోలుగా మాట్లాడుతున్న పాకిస్తాన్‌కు చెందిన నేతలు, అధికారులకు భారత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఎలాంటి దుస్సాహసానికి దిగినా హానికర పరిణామాలుంటాయని విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. తప్పులు కప్పిపుచ్చుకునేందుకు,

-మిగతా 2 లో



## పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

- డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం
- ఓపెన్ వర్సిటీతో తెలంగాణ పోలీస్ శాఖ ఒప్పందం

**హైదరాబాద్,**

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ-, తెలంగాణ పోలీసుశాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దూరవిద్య విధానంలో కానిస్టేబుళ్లు డిగ్రీ చదివేందుకు వీలుగా యూనివర్సిటీ-, పోలీసు అధికారులు ఎంఓయూ చేసుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను డీజీపీ జితేందర్, వర్సిటీ- ఉన్నతాధికారులు మార్చుకున్నారు. డిగ్రీ పూర్తికాని కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు దూరవిద్య విధానం అమలు చేయనున్నారు. కానిస్టేబుళ్లకు కోర్సు మెటీ-రియల్, స్టడీ సెంటర్ యాక్సెస్ ఇస్తామని

-మిగతా 2 లో



## మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

- అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే ఈ దుస్థితి
- ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే కారణం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కేటీఆర్, హరీష్ రావు

**హైదరాబాద్,**

వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు- దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, కేవలం ఎనిమిది

-మిగతా 2 లో

## ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

### రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు



- ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం
- ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం
- స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్
- ద్రవ్యోల్బణం తగ్గుముఖం ..బలంగా ఆర్థిక వ్యవస్థ
- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ,**

స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది

-మిగతా 2 లో

## ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ



- రాయబరేలిలో రాజీనామాచేసి పోటీ చేసే దమ్ముందా
- అక్కడ దొంగ ఓట్లతోనే రాహుల్ గెలవగలిగాడు
- అఖిలేశ్, డింపుల్, డైమండ్ హార్బర్, వయనాడ్‌లపై అనుమానాలు
- మీడియా సమావేశంలో రాహుల్ పై మండిపడ్డ ఎరి రఘునందన్

**హైదరాబాద్,**

దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన

-మిగతా 2 లో

## పులివెందుల, ఒంటిమిట్ట టిడిపి కైవసం

- పులివెందుల్లో వైసిపికి డిపాజిట్ గల్లంతు
- కౌంటింగ్‌ను బారుకాట్ చేసిన వైసిపి

**కడప ప్రతినిధి**

ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసి స్థానాలకు నిర్వహించిన ఉప ఎన్నికల్లో టిడిపి భారీ మెజార్టీతో విజయాన్ని సాధించింది. గురువారం మను పాలిటెక్నిక్ కళాశాలలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. పులివెందుల స్థానానికి 7,794 ఓట్లు పోలయ్యాయి. నోటాకు 11, 145 ఓట్లు తిరస్కరణకు గురయ్యాయి. నోటా, తిరస్కరణకు గురైన ఓట్లుపోగా 7,638 ఓట్లు లెక్కించారు. టిడిపి అభ్యర్థి మారెడ్డి లతకు 6,716 ఓట్లు పడ్డాయి. వైసిపి అభ్యర్థి తుమ్మల హేమంత్ రడ్డికి

-మిగతా 2 లో

తెలుగు దేశం

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# కిష్త్‌వార్‌లో క్లౌడ్ బరస్ట్..

(మొదటి తరువాయి)

సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఘటనా స్థలంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులు, ఆర్మీ, స్థానిక వాలంటీర్లు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో ఆకస్మిక వరదలతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం అప్రమత్త మైంది.ప్రజలు, యాత్రికులకు సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు– చేసింది. ఐదుగురు అధికారులను కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంచింది. కిశ్త్‌వాడ్ జిల్లాలోని ప్రఖ్యాత మాచైల్ మాతా (చండీ)మందిరానికి వెళ్లే యాత్ర బేస్ పాయింట్ ఇదే. ఇక్కడే యాత్రికులు తమ వాహనాలు ఉంచి.. కాలి నడకన దర్శనానికి వెళ్తుంటారు. కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో మెరుపు వరదలు చోటుచేసుకొన్నాయి. ఇది మాచైల్ మాత మందిర యాత్రకు బేస్ క్యాంప్. సహాయక కార్యక్రమాలు

మొదలయ్యాయని సహాయ కమిషనర్ పంకజ్ శర్మ వెల్లడించారు. మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ చోసిటీ–లో క్లౌడ్ బరస్ట్‌లో భారీగా ప్రాణనష్టం చోటు– చేసుకొనే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నష్టం అంచనా వేయడం.. వైద్య సౌకర్యాలు కూడా వేగంగా ఏర్పాటు– చేస్తున్నారు. నా ఆఫీస్‌కు నిరంతరం అప్‌డేట్లు– అందుతున్నాయి. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం అని పేర్కొన్నారు. రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే చోసిటీ–కి తరలి వెళ్లాయి. అదనపు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లను సిద్ధం చేస్తున్నారు. మాచైల్ మాతా మందిరం సముద్ర మట్టానికి సుమారు 2,800 మీటర్ల ఎత్తులో ఉంది. జులై 25న ఈ యాత్ర మొదలైంది. జమ్మూ డివిజన్ నుంచి వేల సంఖ్యలో యాత్రికులు ఇక్కడకు వచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. ఈ పెను విషాదం నేపథ్యంలో మాచైల్ యాత్రను నిలిపివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. అక్కడ బుధవారం క్లౌడ్‌బరస్ట్‌లు చోటు– చేసుకొన్నాయి. శిమ్లా, లాహోల్–స్పితి ప్రాంతాల్లో చాలా నిర్మాణాలు కొట్టుకుపోయాయి. దాదాపు జాతీయ రహదారులతో సహా 300 మార్గాలను మూసివేశారు. శిమ్లాలోని విద్యుత్తు సరఫరా కార్యాలయం కూడా దెబ్బతింది. ఇక కుల్లు జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటు– చేసుకొందని కలెక్టర్ వెల్లడించారు.

# పాక్ భారత్ స్ట్రాంగ్ వార్నింగ్

(మొదటి తరువాయి)

వైఫల్యాలను దాచేందుకు భారత్‌పై విషం చిమ్మడం పాకిస్తాన్‌కు అలవాటేనంటూ మంత్రిత్వశాఖ ఘాటుగా స్పందించింది. పాకిస్తాన్ యుద్ధోన్మాద, ద్వేషపూరిత వ్యాఖ్యలు కొత్తవేం కాదని విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. వారి పద్ధతి ఇదేనని.. ఈ విధానంతో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటారని విమర్శించారు. ఇటీవల జరిగినట్లుగా మళ్లీ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే భారీ మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు. సింధు నది జలాల అంశంపై ఇటీవల పాక్ నేతలతో పాటు సైన్యాధిపతి మునీర్ అడ్డగోలు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.ఇజ్రాయెల్–పాలస్తీనా వివాదంపై జైస్వాల్ మాట్లాడారు. భారతదేశం వైఖరి స్పష్టంగా, స్థిరంగా ఉందని అన్నారు. భారతదేశం కాల్పుల విరమణ, బందీలను బేషరతుగా విడుదల చేయాలని.. గాజాకు నిరంతరాయంగా మానవతా సహాయం సరఫరా కోసం మద్దతు తెలుపుతుందన్నారు. రెండుదేశాల ప్రజలు, శాంతి, భద్రతతో జీవించగలిగేలా భారత్ రెండుదేశాల మధ్య సమస్యల పరిష్కారానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశానికి హాజరువుతారా? లేదా? అన్నదానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని జైస్వాల్ తెలిపారు. ఈ నెలలో రష్యాలోని మాస్కోలో జరగనున్న ఇండియా–రష్యా ఇంటర్–గవర్నమెంటల్ కమిషన్ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పాల్గొంటారని.. వాణిజ్యం, ఆర్థిక, సాంస్కృతిక సహకారంపై చర్చిస్తారన్నారు. భారతదేశం–అమెరికా రక్షణ సహకారాన్ని బలోపేతం చేయడం గురించి జైస్వాల్ మాట్లాడుతూ భారతదేశం–అమెరికా రక్షణ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సంబంధానికి ఒక కీలమైన స్తంభమని.. అమెరికా రక్షణ విధాన బృందం ఆగస్టు మధ్యలో ఢిల్లీకి వస్తుందని తెలిపారు. ఈ నెలలో రెండు దేశాల మధ్య 'యుధ్ అభ్యాస్' అనే సైనిక వ్యాయామం జరుగుతుందని.. అలాగే, ఈ నెలాఖరులో 2 ం 2 ఇంటర్–సెషనల్ సమావేశం కూడా ప్రతిపాదించినట్లు చెప్పారు. రక్షణ, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. డాలర్‌పై మాట్లాడుతూ ఈ అంశంపై ఇప్పటికే తమ వైఖరిని స్పష్టం చేశామన్నారు. డాలర్–డిమోనిటైజేషన్ భారతదేశ ఆర్థిక ఎజెండాలో భాగం కాదన్నారు. భారతదేశం–చైనా సరిహద్దుచ వాణిజ్యంపై తన వైఖరిని స్పష్టం చేసింది. ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్, హిమాచల్ ప్రదేశ్‌లోని షిప్కి లా పాస్, సిక్కింలోని నాథూ లా పాస్ వంటి వాణిజ్య పాయింట్ల ద్వారా సరిహద్దు వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించడంలో సహాయం చేయడానికి చైనా వైపు నుంచి సంప్రదింపులు కొనసాగిస్తున్నామని ఆయన వివరించారు.

# మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

(మొదటి తరువాయి)

నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం –0.44శాతం ఉండగా, జాతీయ సగటు–2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో –0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా 1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం తగ్గుదల మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీ–ఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమని.. క్లూలెస్ కాంగ్రెస్ పాలనలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోందని.. హోప్‌లెస్ గవర్నమెంట్, హోప్‌లెస్ గవర్నెన్స్ అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలు చూపించి మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ కల్పనకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఐటీ–, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళ్లిందని, ఇప్పుడు ఆ రంగాలన్నీ కుదేలయ్యాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కేటీ–ఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా ఉండడానికి తక్షణమే ఆర్థిక సంస్కరణలు, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించాలని సూచించారు. లేకపోతే, తెలంగాణ ఆర్థిక భవిష్యత్తు మరింత దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ పురోగతి పథంలో నడవాలంటే, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోవాలని కేటీ–ఆర్ హితవు పలికారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి కాంగ్రెస్ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక నిర్వహణలో వైఫల్యం చెందారని.. ఆయన ఆరోపించారు. రాష్ట్రం ప్రమాదకర ద్రవ్యోల్బణ స్థాయిలోకి ప్రవేశించిందని తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వరుసగా రెండో నెల కూడా ద్రవ్యోల్బణంలోకి జారుకుందని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఆర్థిక వ్యవస్థ రివర్స్ గేర్‌లో ఉందనడానికి ఇది ప్రమాదకరమైన సంకేతమని తెలిపారు. డిమాండ్ కుప్పకూలిపోతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్క నుండి చూస్తోందని విమర్శించారు. ఆరోగ్యకరమైన వృద్ధిని నిర్ధారించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ కూడా ద్రవ్యోల్బణాన్ని 2–6శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టు–కుందని సూచించారు. కానీ తెలంగాణ ఇప్పుడు 0 శాతం కంటే తక్కువగా ఉందని వివరించారు. గ్రామీణ, పట్టణ ద్రవ్యోల్బణం జూన్‌లో –0.93 శాతం ఉంటే.. జూలైలో –0.44 శాతానికి కు పడిపోయిందని పేర్కొన్నారు. ఇది విజయం కాదు.. ఇది ఆర్థిక రెడ్ అలర్ట్ ఆయన స్పష్టం చేశారు.

# ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

(మొదటి తరువాయి)

ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాల వల్లే 78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్పందన ఇదని, దీనితో మన సాయుధ దళాలు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు– హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్య్రం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్య్రం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు–ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం– 2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి.

# న్యూ ఇండియా థీమ్

(మొదటి తరువాయి)

**అభివృద్ధి దిశగా అడుగులు**

న్యూ ఇండియా థీమ్ తో ఈసారి స్వాతంత్ర దినోత్సవాలు జరుపనుంది కేంద్ర ప్రభుత్వం, ఈ వేడుకలు నైపద్యంలో గ్రాండ్ రిహాల్బల్స్ జరిగాయి. కార్యక్రమంలో సుమారు 2,500 మంది క్యాండేట్లు, మై భారత వాలంటీర్లు న్యూ ఇండియా లోగోను తయారు చేస్తూ... అద్భుతమైన దృశ్యాన్ని సృష్టించారు..

**5000 మంది అతిథులు**

ఈసారి వేడుకలకు 5000 మందిని ప్రత్యేక అతిథులను ఆహ్వానించారు. వారిలో స్పెషల్ ఒలంపిక్స్ 2025లో పాల్గొన్న క్రీడాకారులు, అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించిన అథ్లెట్లు, ఖేలో ఇండియా పారా గేమ్స్ బంగారు పతక విజేతలు, జాతీయ తేనెటీగల పెంపకం మిషన్లో ఉత్తమ రైతులు పోటీల్లో గెలిచిన విద్యార్థులు ఉన్నారు. అంతేకాదు పరిశుద్ధ కార్మికులు, అంగన్వాడీ కార్మికులు, భాగమవుతారు. అలాగే స్వాతంత్ర దినోత్సవం ఆహ్వానకార్డులపై ఆపరేషన్ సింధూర్ లోగో తో పాటు ఇండియా పురోగతికి చిహ్నంగా ఉన్న చినబ్ వంతెన చిత్రాన్ని ముద్రించారు

# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

(మొదటి తరువాయి)

వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

# పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

(మొదటి తరువాయి)

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ– వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ– ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు– కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

# ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

(మొదటి తరువాయి)

మాట్లాడారు. బ్యాలెట్ పేపర్ కాదని ఆ నాటి రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు–. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నామని అన్నారు. రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. మొదట్లో బీజేపీ ఈవీఎంలను వ్యతిరేకించింది.. కానీ శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాత ఈవీఎంలకి మద్దతు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు కరెక్ట్.. ఓడితే రాంగ్ అంటున్నారు.. రాజీవ్ గాంధీ ఆలోచన ప్రోగ్రెస్, రాహుల్ గాంధీ ఆలోచన డిస్ట్రక్టివ్ అని విమర్శించారు. స్పెషల్ ఇంటె–న్సివ్ రివిజన్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని.. బంగ్లాదేశ్ అక్రమ వలస దారులను గుర్తించి ఓటు తీసేస్తారనే భయపట్టుకుందన్నారు. రాహుల్ గాంధీ గెలిచిన రాయబరేలిలో 2 లక్షల ఓట్లపై అనుమానం ఉందని.. 71 వేల 977 ఫేక్ ఓటర్స్ ఉన్నారనన్నారు ఎంపీ రఘునందన్‌రావు. 92 వేల 447 మాస్ ఓటర్ నమోదు చేశారని... 54 వేల ఫేక్ బర్త్ డే సర్టిఫికేట్‌లు పెట్టారని ఆరోపించారు.

# పులివెందుల, ఒంటిమిట్ట టిడిపి కైవసం

(మొదటి తరువాయి)

కేవలం 683 ఓట్లు మాత్రమే లభించాయి. వైసిపి అభ్యర్థి డిపాజిట్ కూడా గల్లంతైంది. ఒంటిమిట్ట జడ్‌పిటిసి స్థానానికి 20 వేల ఓట్లు పోల్‌కాగా, నోటా 29, తిరస్కరణకు గురైన 582 ఓట్లు పోగా 19,389 ఓట్లను లెక్కించారు. మొదటి రౌండులో 9,703 ఓట్ల లెక్కింపులో టిడిపి అభ్యర్థి అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డికి 6,270 ఓట్లు పడ్డాయి. వైసిపి అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డికి 3,165 ఓట్లు పోలయ్యాయి. రౌండవ రౌండ్‌లో 9,686 ఓట్లలో టిడిపికి 6,235 ఓట్లు, వైసిపికి 3,186 ఓట్లు పోలయ్యాయి. మూడు రౌండ్ల కలిపి లెక్కిస్తే టిడిపికి 12,505 ఓట్లు లభించగా వైసిపికి 6,351 ఓట్లు లభించాయి. టిడిపి అభ్యర్థి కృష్ణారెడ్డి 6,154 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గెలుపొందిన అభ్య ర్థులకు ఎన్నికల అధికారులు ధృవీకరణ పత్రాలను అందజేశారు. కౌంటింగ్‌ను వైసిపి బారుకాట్ చేసింది. ఉమ్మడి కడప జిల్లాలోని ఒంటిమిట్ట, పులివెందుల టిడిపి జడ్‌పిటిసి అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించిన నేపథ్యంలో టిడిపి శ్రేణులు బాణాసంచా పేల్చుతూ సంబరాలు చేసుకున్నాయి. పులివెందుల టిడిపి అభ్యర్థి గెలుపు పట్ల మంత్రి సవిత, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# నిరంతరం అప్రమత్తంగా ఉండాలి : డీపీవో





- సిబ్బంది అలసత్వం వహిస్తే సహించేది లేదు.
- లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తుండాలి.
- గత అనుభవాలు గుణా పాఠాలుగా తీసుకోవాలి.
- పారిశుద్ధ్యం విషయంలో రాజీ పడొద్దు.
- ఎక్కడా ప్రాణనష్టం జరగకుండా చూడాలి
- పాలేరు జలాశయం సందర్శన.

**డీపీవో ఆశాలత, డీఎల్పీవో రాంబాబు.**

**పాలేరు ఆర్సీ,14 ఆగస్టు ( తరంగాలు) :** అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత మండల అధికారులకు సూచించారు. గురువారం కూసుమంచి మండలంలోని నరసింహులగూడెం, కూసుమంచి, పాలేరు తదితర గ్రామాలలో డీఎల్ పీవో రాంబాబు, ఎంపీడీవో రామచంద్రరావు తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా నరసింహులగూడెం గ్రామంలో జరుగుతున్నపారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి పాషాకు పలు సూచనలు చేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గతంలో వచ్చిన వరదలను గమనంలో ఉంచుకుని లోతట్టు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. భారీ వర్షాలు, జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో మిగతా శాఖల అధికారుతో సమన్వయం చేసుకుని ఎక్కడా నష్టంజరగకుండా చూడాలన్నారు. గ్రామంలో పారిశుధ్యం ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. అంటువ్యాధులు, విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని సిబ్బందితో నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఎంపీడీవో రామచంద్రారావుకు సూచించారు. అనంతరం కూసుమంచి గ్రామ గంగాదేవి చెరువు అలుగు పారుతుండగా కిష్టాపురం గ్రామానికి రాకపోకలు నిలిచిపోగా అలుగు ప్రదేశాన్ని పరిశీలించారు. వరద ప్రవాహంలోకి ఎవరినీ అనుమతించవద్దన్నారు. అనంతరం పాలేరు రిజర్వాయర్ కు కొనసాగుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించి, నీటిపారుదల శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించడంతో నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. చేపలవేటకని స్థానిక ప్రజలు నీటి ప్రవాహాల వద్దకు వెళ్లవద్దని మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామచంద్ర రావు మాట్లాడుతూ మండలవ్యాప్తంగా ఎక్కడెక్కడ ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయో ఆ ఏరియాలలో సిబ్బందిని ముందస్తుగా అప్రమత్తం చేశామని, ప్రజలకు అవగాహన కల్పించి, రాకపోకలు సాగించకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. డీఎల్పీవో రాంబాబు మాట్లాడుతూ పారిశుధ్యం విషయంలో రాజీ పడొద్దని, వర్షాలకు జనాలను అప్రమత్తం చేయాలని సూచించారు. మంచినీరు సరఫరా, బ్లీచింగ్, ఫ్రీమోఫాస్ పిచికారీ లాంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీవో ఆశాలత, డీఎల్పీవో రాంబాబు, ఎంపీడీవో రామచంద్రరావు, కూసుమంచి గ్రామ కార్యదర్శి నీరజ, పాలేరు కార్యదర్శి హరీష్, నర్సింహులగూడె గ్రామ కార్యదర్శి పాషాతో పాటు జుజ్జులరావుపేట గ్రామ కార్యదర్శి రవిశంకర్, లస్కర్లు అజయ్, వెంకన్నతదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సెటిల్ మెంట్

# అడ్డానా బిజెపి నాయకులు ఆరోపణ

**కల్వకుర్తి.ఆగస్టు 14 తరంగాలు ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు,ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్ మాట్లాడుతూ,క్యాంప్ ఆఫీస్ ఇచ్చింది ప్రజల సమస్యల కోసం కాంగ్రెస్ పార్టీ అడ్డ కాదు.సెటిల్మెంట్లకు అడ్డగా మారింది,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మీరు వచ్చి 20 నెలలు పూర్తి అయింది.కానీఇంతవరకు విద్యార్థులకోసం కల్వకుర్తిలో ఒకగ్రంథాలయాన్నికట్టలేకపోయారు.గ్రంథాలయం పక్కనే బెల్టు షాపులు ఉన్నాయి,వాటి వల్లయువత మత్తు పదార్థాలకుబానిసవుతున్నారు.ఆచారి పై మాట్లాడిన పెద్ద మనుషులకు అర్హత లేదని ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడితే తప్పులేదు కానీ అర్హత లేని వారు కూడా క్యాంప్ ఆఫీస్ ను మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంల మీటింగ్లకు ఉపయోగించుకుంటున్నారని ఇంకోసారి క్యాంప్ ఆఫీస్ లో మీటింగ్లు జరుగుతే అక్కడికి బిజెపి నాయకులు రావాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిలర్ మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మీ మీద వ్యక్తిగతవిమర్శలు




చేయాలనుకుంటే మీరు కల్వకుర్తిలో తిరగ తిరగలేరని.బృంగి ఆనంద్ కుమార్ సర్పంచ్ గా ఉన్న రోజుల్లో ఎంతో అవినీతి పనులు చేయడం జరిగిందనిగ్రామపంచాయతీకికేటాయించిన ప్లాట్లను అమ్ముకున్న ఘన చరిత్ర అతనికి ఉందని గ్రామ పంచాయతీకి చెందిన ప్లాట్లను ప్రభుత్వానికి అప్పజెప్పాలనీ, లేనియెడల అతడు అమ్మిన గ్రామపంచాయతీ ప్లాట్ల దగ్గరికి ప్రతి బిజెపి నాయకుడు వెళ్లి చర్చ పెడతామని చర్చకు బృంగి ఆనంద్ కుమార్ బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిలర్ మొగిలి దుర్గాప్రసాద్ హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులుసూర్య కృష్ణ గౌడ్ నీరుకంటి రాఘవేంద్ర గౌడ్ బోడ నరసింహ.పాలకూర రవిగౌడ్ సురేందర్ గౌడ్ నాపశివ అభి గౌడ్.తగుళ్ల వెంకటేష్ యాదవ్ తొడేటి అరవింద్ రెడ్డి అఖిల్ మాకం శ్రీనివాస్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఆసుపత్రిని ప్రారంభించిన హరీష్ రావు, పెద్ది





**నర్సంపేట ఆగస్టు 15 తరంగాలు:** నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో నూతనంగా నిర్మించిన గ్రీన్ స్టార్ హాస్పిటల్ ను మాజీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్ వై సతీష్ రెడ్డి నాగూర్ల వెంకటేశ్వర్లు మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఓడిసిఎమ్మెస్ చైర్మన్ గుగులోతు రామస్వామి ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి డా. లెక్కల విద్యాసాగర్ రెడ్డి నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజకుమార్ ఆసుపత్రి యాజమాన్యం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మాజీ ఎంపీపీలు జడ్పీటీసీలు మండల పార్టీ బాధ్యులు పిఎసిఎస్ చైర్మన్లు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నియోజకవర్గస్థాయి పార్టీ నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు వివిధ ప్రజా సంఘాల నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## హరీష్ రావు సమక్షంలో

# బీ.ఆర్.ఎస్ లో చేరిక



**నర్సంపేట ఆగస్టు 15 తరంగాలు:** గురజాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిరిపురపు లక్ష్మీనారాయణ గురువారం కాంగ్రెస్ పార్టీని వీడి మాజీ మంత్రి హరీష్ రావు మరియు పెద్ది సుదర్శన్ రెడ్డిల సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు మోటూరి రవితోపాటు గ్రామ పార్టీ బాధ్యులు పాల్గొన్నారు.

## కముటం రవీందర్ కుటుంబానికి మాజీ ఎంపీ మాలోత్ కవితమ్మ పరామర్శ





**మహబూబాబాద్ ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు. 14,తరంగాలు:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ విలేజీ కేసముద్రంకి చెందిన బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్ సోదరుడు కముటం రవీందర్ ఇటీవల స్వర్గస్థులవగా వారి చిత్ర పటానికి పూలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు.భారస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవితమ్మ. ఈ పరామర్శలో వారి వెంటభారాస జిల్లా నాయకులు నీలం దుర్గేష్,మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులుసట్ల వెంకన్న, పట్టణ అధ్యక్షులువీరు నాయక్, నాయకులు రడం శ్రీనివాస్,కముటం స్వామి,మాసాడి శ్రీను, కముటం శ్రీరంగం, కముటం శ్రీధర్, స్వామి తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ మేళ సద్వినియోగం చేసుకోవాలి



**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్ట్.14, తరంగాలు:** జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు ఫ్లిప్ కార్ట్ సంస్థ నందు మహబూబాబాద్ జిల్లాలో డెలివరీ బాయ్స్/ గర్ల్ గా పనిచేయుటకు పదవ తరగతి ఆ పైన చదివిన అభ్యర్థులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది:18.8.2025 న జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు డ్రైవింగ్ లైసెన్స్, బైక్, స్మార్ట్ ఫోన్ తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు. అర్హత ఆసక్తి కల్గిన అభ్యర్థులు జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళా కు విద్యార్హత సర్టిఫికేట్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ వివరాలతో హాజరై ఈ అవకాశాన్నివినియోగించుకోవాలని ఆమె సందర్భంగా పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు హెచ్.ఆర్ యం.. భాస్కర్ ని ఫోన్ నెం. 9398991458 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చునని తెలిపారు.

## మండల ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్సై నాగరాజు**



**పాలేరు ఆర్సీ, 14 ఆగస్టు (తరంగాలు)** రాబోయే రెండు మూడు రోజుల భారీ వర్షాలు వస్తాయనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కూసుమంచి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కూసుమంచి సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజల భద్రత దృశ్య 24 గంటలు అధికారులు, మా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రకటనలో తెలిపారు. ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పొంగిపొర్లనున్న వాగులు, వంకలు వద్దకు వెళ్లవద్దు. జలాశయాలు, చెరువులు, కుంటలు చూడడానికి వెళ్లకూడదు – ప్రమాదానికి గురయ్యే అవకాశముంది. కావున అట్టి ప్రదేశాలకు ప్రజలు ఎవరు కూడా వెళ్లకూడదు.వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పొలాల్లో పడిపోయిన విద్యుత్తు తీగలతో ప్రమాదం కలిగే అవకాశం ఉన్నందున రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పురాతన కట్టడాలు లేదా పురాతనమైన ఇండ్లు పురాతనమైన గోడలు ఉన్నట్లయితే వర్షతాకిడికి నాని కింద పడే అవకాశాలు ఉన్నాయి కావున ప్రజలు అప్రమత్తంగా ఉండవలెను.ఎక్కడైనా వరద ఉధృతి తలెత్తిన సందర్భంలో మన పోలీసు సిబ్బంది, అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి ప్రాణ నష్టం లేకుండా చూడాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.రెవెన్యూ , వ్యవసాయం , గ్రామీణాభివృద్ధి , పశుసంవర్ధక , ప్రజా రవాణా, నీటిపారుదల వంటి అన్ని విభాగాలతో సరైన సమన్వయం చేసుకోవాలి అని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

అత్యవసర సమయంలో డయల్ 100 ( లేదా )పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్:ం 8712659133( లేదా ) సంబంధిత పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## జిల్లాను కుష్టు రహిత జిల్లాగా మార్చాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్**



**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్ట్.14, తరంగాలు:**
కుష్టు వ్యాధిగ్రస్తులకు సంపూర్ణ చికిత్స అంధించి మహబూబాబాద్ జిల్లాను కుష్టు రహిత జిల్లాగా మార్చాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ తెలిపారు.గురువారం ఐ.డి.ఓ.సి లోని జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యలయం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న లేప్రసి నోడల్ సూపర్ వైజర్స్ కి కుష్టువ్యాధికి సంభధించిన రికార్డుల నిర్వహణ, రిపోర్టింగ్ పై ఏర్పాటు చేసిన సమావేశములో ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ త్వరలో జాతీయ పరిశీలక బృందం జిల్లాను సందర్శించనున్నట్లు సింపుల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ లో వున్నటువంటి 7 రికార్డులను సక్రమముగా నిర్వహించాలని తెలిపారు.కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని పేర్కొంటూ, ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారి వారి క్షేత్రస్థాయిలో స్పర్శ లేని మచ్చలు గాని, రాగి వర్ణము కలిగిన మచ్చలు గాని ఉంటే అట్టి వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారికి పంపించి నిర్ధారించాలని ఒకవేళ కేసును గుర్తిస్తే పూర్తి కాలము చికిత్స తీసుకునేటట్లు ఆశా కార్యకర్తలు వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈకార్యక్రమంలోలెప్రసి ,ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాల్య, ఎల్లయ్య, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, నోడల్ సుపెర్వైసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాణా ప్రతాప్



**నర్సంపేట ఆగస్టు 15 తరంగాలు:**
నర్సంపేట పట్టణంలోని కమలాపురం గ్రామానికి చెందిన ఏష బోయిన మంజుల రాజేష్ దంపతులకు సంబంధించిన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి గురువారం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్ ఖానాపురం మండల బిజెపి సీనియర్ నాయకుడు యాక సాయన్న ఊరటి శ్రీకాంత్ రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు

## బిజెపికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే బీసీ బిల్లు ఆమోదింప చేయాలి



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు. 14, తరంగాలు:**
గురువారం కేసముద్రం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం చాగంటి కిషన్ అధ్యక్షతన జరిగింది.సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ ఆకుల రాజు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం కోసం అసెంబ్లీ తీర్మానంచేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి 8మంది ఎంపీలు గెలిచారనీ, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు అయ్యారన్నారు.బీసీ ని ముఖ్యమంత్రి చేస్తానని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రకటించిన బిజెపికి బీసీ ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతితో ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ల సాధన కోసం సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తుందని,రాబోయే రోజుల్లో పోరాటాలు ఉద్ధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు,మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న,మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకుబ్ రెడ్డి, కావటి నర్సయ్య, జల్లే జయరాజు, మోడెం వెంకటేశ్వర్లు, నీరుటి జలంధర్, తాడబోయిన శ్రీశైలం, అల్లుగొండ సావిత్ర,జాటోత్ వెంకన్న,సోమరపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో పరస్పర దాడులు ఏడుగురు అరెస్టు

**-టౌన్ ఏసీపీ రమణమూర్తి**



**ఖమ్మం జిల్లా బ్యూరో:ఆగస్టు14(తరంగాలు) ఖమ్మం:**
గోపాల పురం: మద్యం మత్తులో ఇరువర్గాలు రెచ్చిపోయి పరస్పర దాడులకు తెగబడిన ఘటనలో 11 మందిపై కేసులు నమోదు చేసి ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.బుధవారం రాత్రి ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాలపురంలో మద్యం తాగిన మత్తులో రాకేష్ అనే వ్యక్తి రోడ్డుపై అడ్డంగా పడుకోవడంతో రాకేష్ భార్య దుర్గ భవానితో సమీపంలో దుకాణం నడుపుతున్న కవిత,వేణుగోపాల్ వాదించడంతో మొదలైన గొడవ,పాత కక్షలు కూడా తోడు కావడం,కొంతమంది ఆకతాయిలు జత కావడంతో పరస్పరం దాడులు చేసుకున్నారు.ఈ నేపథ్యంలో ఆకతాయిల బ్యాచ్ పెట్రోల్ తెచ్చి షాపు ఎదుట వున్న వస్తువులపై పోసి నిప్పు అంటించిగా పక్కన పార్క్ చేసిన స్కూటీ పాక్షికంగా తగలబడిందని తెలిపారు.దాడుల పాల్పడిన నేపథ్యంలో పరస్పరం ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకోవడంతో ఇరువురిపై కేసులు నమోదు చేసి విచారణ అనంతరం ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ తరలించామని అన్నారు.మరో ఇద్దరు హాస్పటల్ లో చికిత్స పొందుతూన్నారని,ఇద్దరు పరారీలో వున్నారని పేర్కొన్నారు.మాదక ద్రవ్యాలు ఏమైనా స్వీకరించరా? లేదా తెలుసుకునేందుకు గంజాయి కిట్ ద్వారా అందరికి మూత్ర పరీక్షలు నిర్వహించి,గంజాయి, మాదక ద్రవ్యాలు తీసుకోలేదని నిర్ధారించారు. గంజాయి తీసుకునే వ్యక్తులకు 15 రోజుల వరకు మూత్ర పరీక్షలలో తెలుసుకునే అవకాశం వుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.రుదావత్ దుర్గా భవానీ ఫిర్యాదుతో,ఎ 1 గోపాల్, ఎ 2 వేణు, ఎ 3 వినోద్, ఎ 4 లక్ష్మి, ఎ 5 కవిత.బానోత్ వేణు ఫిర్యాదు తో ఎ 1 రాకేష్, ఎ 2 శ్రీనాధ్, ఎ 3 మహేష్ ఎ 4 ఉమేష్, ఎ 5 వరుణ్ తేజ, ఎ 6 కార్తీక్ లపై కేసులు నమోదు చేశారు.ముఖ్యంగా ఎలాంటి ఆధారాలు,నిర్ధారణ లేకుండా గంజాయి మత్తులో దాడులు చేశారని,సంభంధిత పోలీస్ అధికారుల వివరణ లేకుండా పత్రికల్లో ప్రచురించి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని సూచించారు.

## ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా పారదర్శకంగా 40 ఇండ్ల కేటాయింపు పూర్తి**
**-పింజర మదుగు,ముచ్చర్ల లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్**





**ఖమ్మం జిల్లా బ్యూరో:ఆగస్టు14(తరంగాలు) ఖమ్మం :**
లబ్ధిదారులకు ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా కేటాయించామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్,కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తో కలిసి కామేపల్లి మండలం పింజరమడుగు,ముచ్చర్ల ప్రాంతాల్లోని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.... పింజరమడుగు,ముచ్చర్ల ప్రాంతాల్లో నిర్మించి చాలా రోజులుగా పెండింగ్ ఉన్న 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేయడం జరిగిందని అన్నారు.నేడు జరిగిన అలాట్ మెంట్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసిన ఇండ్ల పట్టాలను త్వరలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రుల చేతుల మీదుగా పంపిణీ చేస్తామని అన్నారు.పింజరమడుగు గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను,ముచ్చర్ల గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలోనే లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేశామని అన్నారు.ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని,ఏ లబ్దిదారుడికి ఏ నెంబర్ ఇండ్లు కేటాయించాలనే అంశం పూర్తి పారదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా ఆన్ లైన్ ద్వారా కేటాయించామని అన్నారు.ఈ సమావేశంలో కామేపల్లి తహసీల్దార్ సుధాకర్, పింజరమడుగు, ముచ్చర్ల డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడొద్దు..

**-అందరికీ యూరియా అందుతుంది..**
**-నానో యూరియా పై రైతులకు అవగాహన..**
**-ఏవో బానోత్ వెంకన్న..**



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు.14, తరంగాలు:**
గురువారం కేసముద్రం మండలంలో ఎరువుల దుకాణాన్ని సహాయ వ్యవసాయ సంచాలకులు మహబూబాబాద్ డివిజన్ అజ్మీరా శ్రీనివాస్ ,మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న,తో కలిసి పలు ఎరువుల దుకాణాలలో గల యూరియా నిలువలను తనిఖీ చేయడం జరిగింది. స్టాక్ రిజిస్టర్, బ్యాలెన్స్, పి ఓ ఎస్ మిషన్ బాలన్స్, గోడం బ్యాలెన్స్, స్టాక్ బోర్డు వివరాలు ఇన్వైస్లను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏ డి ఏ మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఎవరైనా యూరియా ను బ్లాక్ మార్కెటింగ్ చేసినా, అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు పిఓఎస్ మిషను మరియు ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్ జీరా క్సు ద్వారా మాత్రమే యూరియాను, ఇతర ఎరువులను సప్లై చేయాలని వారు కోరారు. నియమ నిబంధనలు అతిక్రమించిన ఎరువుల డీలర్ల పై నిత్యవసరం వస్తువుల చట్టం 1955 మరియు ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు, ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్కులు,ఇన్వైస్లు,స్టాక్ బోర్డులు అప్డేట్ చేయాలని సూచించారు. నానో యూరియా మీద రైతులకు అవగాహన కలిగిచినారు, పైపాడుగా పిచికారి చేసి వివిధ పంటలలో మంచి పంట దిగుబడులను పొందాలని వారు సూచించారు.దఫా ల వారీగా యూరియా వస్తున్నందున రైతులు ఎవరూ అధైర్య పడొద్దని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో లు, రైతులు పాల్గొన్నారు.

## ఇండ్లు లేని వితంతువులకు తక్షణమే

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**-జల్లే జయరాజు సిపిఎం పార్టీ, మున్సిపాలిటీ శాఖ కార్యదర్శి**



**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు. 14, తరంగాలు:**
గురువారం రోజున కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్లో సిపిఎం పార్టీ మున్సిపల్ శాఖ కార్యదర్శి జల్లే జయరాజు,సీనియర్ నాయకులు చాగంటి కిషన్ పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది ,కానీ అర్హులైన వితంతువులకు, వికలాంగులకు ,నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదని అన్నారు.ఎన్టీఆర్ నగర్లో దాసరి స్వరూప వైఫ్ ఆఫ్ కృష్ణమూర్తి ( లేట్) గత ఐదు సంవత్సరాల క్రితం స్వరూప భర్త చనిపోవడమైనది. వారికి ఉన్న పెంకుటిల్లు మొత్తం వర్షాలకు కూలిపోయిన సందర్భంలో వేరే చోట కిరాయికి ఉండడమైనది. కానీ ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా ఇలాంటి వారికి మొదటి విడతలో ఇల్లు సాంక్షన్ కాకపోవడం బాధాకరమని వాపోయారు.అదేవిధంగా నిరుపేదలకు ఇంటి నెంబర్లు లేక చాలామంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత మున్సిపాలిటీ అధికారులు స్పందించి అర్హులైన వారందరికీ ఇంటి నెంబర్లు ఇవ్వాలని,వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇంటి పిల్లర్లు నిర్మించుకున్న వారికి తక్షణమే బిల్లులు చెల్లించాలని రాష్ట్రప్రభుత్వం డిమాండ్ చేసారు.

# ఎన్ ఎస్ టి రోడ్ నిర్వాసితులకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలి

-సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు14(తరంగాలు) ఖమ్మం :**
ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు ప్రధాన రహదారిపై గత 40 సంవత్సరాలుగా వున్న షాప్ లను తొలగించడానికి ముందు వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎన్ఎస్టీ రోడ్ నిర్వాసితులు సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ మేనేజర్ కిషోర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరం రోజు రోజుకు విస్తరణ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ బాగా పెరిగింది అని,వాహనాలు పెరుగుతున్న ఈ సమయంలో రహదారులు విస్తరణ అవసరం కూడా వుంది అని,అలాగే రోడ్లు విస్తరణ జరిగే ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాలుగా అప్పటి వరకూ వున్న భూ నిర్వాసితులకు కూడా ప్రభుత్వం తగిన నష్టపరిహారం తో పాటు,వారికి స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ టు సరితా క్లీనిక్ సెంటర్ రోడ్ పక్కన గత 40 సంవత్సరాలుగా వివిధ చిన్న చిన్న షాపులు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి విష్ణు, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్,నాయకులు వీరభద్రం,ఎస్ కే.హుస్సేన్, సుభాష్,మల్లికార్జున్ రెడ్డి,శివా తదితరులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువులో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు





**పాలేరు ఆర్సీ,14 ఆగస్టు (తరంగాలు)**
కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయి. గత నాలుగు రోజులుగా విరామం లేకుండా వస్తున్న వర్షాలకు గ్రామంలోని అన్ని వీధుల్లో మురుగు నీరు నిల్వ ఉండగా వాటిని తొలగిస్తున్నారు. నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. దోమల నిర్మూలనకు చర్యలు తీసుకున్నారు. డ్రైనేజీలను శుభ్రం చేస్తున్నారు. నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉంటే వాటిని పరిశీలించి నీటిని తొలగిస్తున్నారు. స్థలం ఓనర్లను పిలిపించి నీటినీ తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, అయితగాని నాగేశ్వరరావు, సిబ్బంది రమేష్, గోపి, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.

## నర్సంపేటలో హార్ ఘర్ తిరంగా ర్యాలీ






**నర్సంపేట ఆగస్టు 15 తరంగాలు:**
భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో గురువారం నర్సంపేట పట్టణంలో హార్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం నుండి పాకాల సెంటర్ వరకు మువ్వన్నెల జెండాలు చేతబట్టి తిరంగా ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు మరియు జిల్లా పార్టీ అధ్యక్షుడు గంటా రవికుమార్ సూచన మేరకు హార్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు ఎడతెరిపిలేని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జాతీయ త్రివర్ణ పతాక జెండాలతో యువమోర్చా నాయకులతో కలిసి తిరంగా యాత్ర ర్యాలీలో పాల్గొన్నారు నర్సంపేట నియోజకవర్గం ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ప్రతి పౌరుడు భారత జాతి సమాఖ్యతను కాపాడుతూ భావి తరాలలో దేశభక్తి స్ఫూర్తిని నింపాల్సిన అవసరం ఉందని రాణా అన్నారు అలాగే ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేసి భారత జాతి సమాఖ్యతను చాటాలన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా ఆయా మండలాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు మాజీ ప్రజా ప్రతినిధులు యువమోర్చా నాయకులు మహిళా మోర్చా నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలి

కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్.



**పాలేరు ఆర్సీ,14 ఆగస్టు (తరంగాలు).**
ఖమ్మం జిల్లా లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది. గత మూడు రోజులుగా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఎవరు బయటకు రావోద్దని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ ప్రజలను కోరారు. రాబోయే మూడు రోజుల్లో భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశం ఉంది. వర్షాల దృష్ట్యా ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని అయన కోరారు. గ్రామాల్లో చెరువులు అలుగుల ప్రవాహం ఉధృతిగా ఉన్నది, రహదారులపై వరద ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎవరు రోడ్లు దాటోద్దని, నీటిలోకి దిగవద్దని, చేపల వేటకు వెళ్ళవద్దని ఆయన కోరారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 కు, ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాలన్నారు. ముఖ్యంగా ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, ఇంట్లో తడిసిన గోడలను తాకోద్దని కోరారు. శిధిలావస్థలో ఉన్న నివాసాల్లో ఉండకూడదని ఆయన ప్రజలను కోరారు..

## నిరుపేద ఆడబిడ్డ పెండ్లికి కొండంతా అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సహాయం



**తలకొండపల్లి.ఆగస్టు 14 తరంగాలు ప్రతినిధి**
తలకొండపల్లి మండల పరిధిలోని హర్యా నాయక్ తాండ గ్రామ పంచాయితీ పరిధిలోని సూర్య తండాకు చెందిన తల్లి తండ్రి లేని నీరు పేదరాలైన జర్పులవత్ మంజుల వివాహానికి సహాయం చేయాలని గిరిజన ఐక్యవేదిక జిల్లా నాయకులు కుర్ర కృష్ణ నాయక్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని కోరడంతో,వెంటనే స్పందించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 కేజీల బియ్యాన్ని ట్రస్ట్ సభ్యుల ద్వారా అందించడం జరిగింది..నిరుపేద ఆడపడుచుపెండ్లికిబియ్యాన్నిఅందించినందుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కు,సభ్యులకు కృతజ్ఞతలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కొర్ర కృష్ణ నాయక్,ఇస్లావత్ హనుమాన్ నాయక్,మాజీ వార్డు సభ్యులు జరుపుల హన్మ,హరియ నాయక్,రవి నాయక్,మల్లేష్ నాయక్,మాన్య రవి,తదితరులు ఉన్నారు.

## హరీష్ రావు కి వినతి పత్రం అందజేసిన ప్రైవేటు కళాశాలల యాజమాన్యం



**నర్సంపేట ఆగస్టు 15 తరంగాలు:**
పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించేలా కృషి చేయాలని కోరుతూ నర్సంపేట ప్రైవేటు కళాశాలల యజమానులు మాజీ మంత్రి హరీష్ రావుకు గురువారం నర్సంపేట పట్టణంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించేలా ఒత్తిడి తీసుకురావాలని కోరారు అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి పెండింగ్లో ఉన్న బకాయిలను ఏప్రిల్ నుండి ఇస్తానని మాట ఇచ్చాడని కానీ నేటికీ ఐదు నెలలు గడిచినా బకాయిలు చెల్లించకపోవడం బాధాకరమన్నారు ప్రభుత్వ పెద్దలను కలవడానికి కూడా అవకాశం ఇవ్వడం లేదని కావున మీ ద్వారా సమస్యను ప్రభుత్వ పెద్దలకు తెలపాలని విన్నవించారు హరీష్ రావు ని కలిసిన వారిలో సిద్ధార్థ కళాశాల సుధాకర్ రెడ్డి పరమేశ్వర్ వీరమల్ల మాధవరెడ్డి మాతంగి అనిల్ ఆచార్య డిగ్రీ కళాశాల నుండి జీజుల సాగర్ బాలాజీ కళాశాల నుండి తడిగొప్పుల ప్రవీణ్ గిర్నిబావి కళాశాల నుండి తిరుపతి యాకూబ్ భద్రకాళి కళాశాల నుండి మనోహర్ ఎస్ ఆర్ కళాశాల నుండి కుమార్ తో పాటు తదితరులు ఉన్నారు.

## భూ భారతి రిజిస్ట్రేషన్ పారదర్శకంగా నిర్వహించాలి.

- మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి.



**పాలేరు ఆర్సీ 14 ఆగస్టు (తరంగాలు) :**
రిజిస్ట్రేషన్ అధికారులు భూ భారతి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని గురువారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రిజిస్ట్రేషన్లు ఎలా కొనసాగుతున్నాయని, రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని సబ్ రిజిస్ట్రార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రిజిస్ట్రేషన్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మాజీ సర్పంచులు చెన్నా మోహన్, గుండా దామోదర్ రెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రవి, ఎస్సై నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 15 ,16న జరగవలసిన ఐఎఫ్టియు రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు సెప్టెంబర్ 13, 14 వాయిదా

శివారపు శ్రీధర్ ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి



**మహబూబాబాద్ ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు.14, తరంగాలు:**
భారీ వర్షాల కారణంగా భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించినందున రాష్ట్రవ్యాప్తంగా వచ్చే కార్మిక సంఘ నాయకులు రాకపోకలకు ఇబ్బంది అవుతున్నందున 13 సాయంత్రం ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఆఫీస్ బ్యారేజ్ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకొని కేసముద్రం ప్రధానంగా పారిశ్రామిక ప్రాంతం కార్మిక సెంటర్ అయినందున క్లాసులను విజయవంతంగా నిర్వహించుకోవాలంటే ఈ వర్షాల కారణంగా నిర్ణయించుకోలేము అని భావించి తిరిగి సెప్టెంబర్ 13, 14వ తేదీన ఇదే కేసముద్రం హరిహర గార్డెన్ లో నిర్వహిస్తామని తెలియజేశారు. ఇప్పటికే క్లాసుల నిర్వహణకోసం సహకరించినటువంటి వ్యాపార వర్గాలకు,మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ క్లాసులు తిరిగి 13, 14 సెప్టెంబర్ లో ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్, జిల్లా నాయకులు భూక్య రాములు పాల్గొన్నారు.

# జర పట్టించుకోండి సారూ...



**నర్సంపేట ఆగస్టు 15 తరంగాలు:** నర్సంపేట మండలంలోని దాసరిపల్లె గ్రామంలో గత కొన్ని రోజులుగా వీధిలైట్లు వెలగకపోవడంతో పలు వార్డుల ప్రజలు రాత్రి సమయాలలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీకట్లో బయటికి వెళ్లాలంటే ప్రాణం అరిచేతుల్లో పెట్టుకొని పోవాల్సి వస్తోందని గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో విసిగిన గ్రామ ప్రజలు వీధిలో లైట్లు వెలగడం లేదు జర పట్టించుకోండి సారూ అంటూ ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఏడుపాయల ఆలయం మూసివేత





-పరవాళ్ళు తొక్కుతున్న మంజీరా..
-సందర్శించిన ఆర్డిఓ రమాదేవి..
-రాజగోపురంలో అమ్మవారికి పూజలు...

**పాపన్నపేట, ఆగస్టు 15 తరంగాలు:** జిల్లాలో వెలసిన ఏడుపాయల వన దుర్గ మాత ఆలయాన్ని మూసివేసిన ఆలయ నిర్వాహకులు. సింగూరు ప్రాజెక్టు నుండి అధికారులు బుధవారం దిగువకు నీటిని వదలడంతో ఏడుపాయల సమీపంలో గల వనదుర్గ ప్రాజెక్ట్ పొంగి పొర్లుతుంది దీంతో వనదుర్గమ్మ ఆలయం ముందు మంజీరా నది పరవాళ్ళ తొక్కుతూ గలగల పాడుతోంది వరద ఉధృత భారీగా పెరగనున్న నేపథ్యంలో ఆలయ నిర్వాహకులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు గురువారం మధ్యాహ్నం ప్రధాన ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు భక్తుల దర్శన నిమిత్తం రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించి భక్తులకు దర్శనాన్ని కల్పిస్తున్నారు ఆలయానికి విచ్చేసిన భక్తులు ప్రధాన ఆలయం వైపు ఎవరు వెళ్లకుండా పాపన్నపేట పోలీసు శాఖ వారు బారికేడ్లు ఏర్పాటు చేశారు రాజగోపురంలో ప్రతిష్టించిన అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలి భక్తులకు సూచించారు

**ఏడుపాయలను సందర్శించిన ఆర్ డి ఓ**

ఏడుపాయల దేవస్థానం వద్ద మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో భక్తుల భద్రత దృష్ట్యా మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, గురువారం ఏడుపాయల దేవస్థానానికి విచ్చేసి మంజీరా పరవాహిక ప్రాంతాన్ని సందర్శించారు అనంతరం అధికారులకు తగు సలహాలు సూచనలు చేశారు

ఈ కార్యక్రమంలో, తాసిల్దార్ సతీష్ కుమార్, పోలీసు సిబ్బంది, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబానికి శ్రీ రేణుక ఎల్లమ్మ యూత్ సభ్యులు పరామర్శ



**నర్సింహులపేట ఆగస్టు 14 తరంగాలు** మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన దడిగల పద్మ అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని రేణుక ఎల్లమ్మ యూత్ సభ్యులు పరామర్శించి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.

గ్రామంలో ఏ కష్టం వచ్చినా ముందు వరుసలో ఉండి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని అన్నారు కార్యక్రమంలో యూత్ సీనియర్ నాగరాజు, అధ్యక్షుడు కుదుర్ల అర్జున్, ఉపాధ్యక్షుడు నజీర్, రంజాన్, సందీప్, సుఫీ, సారయ్య, లింగన్న, యాకన్న, ఉప్పలయ్య , కొత్త జెన్నయ్య, బిక్షం, కృష్ణయ్య, భాష, వెంకన్న, సురేష్, శ్రీను ,యూత్ సభ్యులు,, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలి





**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి**
**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**గోపాల్ పేట్ ఆగస్టు 15 తరంగాలు:** మండల పరిధిలోని పొల్కెపహాడ్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎస్.ఈ మంద తిరుపతి రెడ్డి తన సొంత ఖర్చులు 80,000 వేల రూపాయలతో విద్యార్థులకు అందరికీ ఉచితంగా బూట్లు, టై, బెల్ట్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హాజరయ్యారు. పాఠశాలకు విచ్చేసిన ఎస్పీ కి విద్యార్థిని విద్యార్థులు ఘనంగా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... బాలలకు తరగతి గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది అన్నారు. ప్రజలకు చట్టాలు, శిక్షలు సత్ప్రవర్తన పై అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపినారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదవాలి, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలి, ప్రజలకు సేవలు అందించే విధంగా ఎదగాలి అన్నారు. చాలా సంత్సరాల క్రితం చదువుకోవడానికి సరియైన వసతులు లేవు ఇప్పుడు పరిస్తితి మారినది ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించి ఉన్నతమైన నాణ్యమైన సాంకేతిక విద్య అందిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నో నైపుణ్యాలతో విద్యను బోధిస్తున్నారు అన్నారు. విద్యార్థులు మంచి పుస్తకం, మంచి స్నేహితున్ని ఎంచుకుంటే చాలా సాధించవచ్చు అన్నారు. జిల్లాలో రాష్ట్రంలో ఉన్న ప్రముఖులు, విద్యావంతులు, అధికారులు చాలావరకు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి వచ్చినవారే అన్నారు. విజయం సాధించిన వారి జీవితాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ పాఠశాలలో చదివి ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన వారికి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.10,116/-, రూ.5116/- రూపాయలను విద్యార్థుల కు జిల్లా పోలీసు శాఖ తరపున బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గోపాలపేట ఎస్సై,నరేష్, గోపాల్ పేట్ మండల విద్యాశాఖ అధికారి,ప్రభాకర్, పోలికేపహాడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఈశ్వరచారి, పాఠశాల ఉపాధ్యాయులు, శంకర్, నాగేంద్రం, కవిత,స్వామి, తెజెశ్వర్ రాజశేఖర్ , సునీత, ఈశ్వర్ శాస్త్రి, గ్రామస్తులు ప్రవీణ్ కుమార్ గౌడ్, గద్దె రాములు,బలరాం, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎంపీడీవో రామచంద్రరావు**



**పాలేరు ఆర్సీ, 14 ఆగస్టు (తరంగాలు)** కూసుమంచి మండలం లో మరో రెండు రోజులు అత్యంత భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ, హెచ్చరిస్తున్న తరుణంలో మండల పరిధిలో ప్రజలు అప్రమతంగా ఉండాలని, కూసుమంచి మండల ఎంపీడీవో రామచంద్రరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతేనే తప్ప ప్రయాణాలు చేయాలని, వాగులు వంకల్లో నీటి ప్రవాహాలు దాటవద్దని , జాలారులు చేపల వేటకు వెళ్లొద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సూచించారు.

# బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి






**క్రమశిక్షణ తో ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం పెంచే విధంగా నిజాయితీగా పనిచేయాలి: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,**

**గోదావరిఖని ,ఆగస్టు 15 తరంగాలు:** పోలీసుల గౌరవ మర్యాదలు పెంపోందించే విధంగా క్రమశిక్షణ తో నిజాయితీగా పోలీస్ అధికారులు పనిచేయాలని , పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు బాధితుల పిర్యాదు లపై తక్షణమే స్పందించాలని పోలీస్ అధికారులు రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఈరోజు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు వివరాలు, వారు పై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితులు, వారి కదలికల గురించి, అనుమానితులు, కేడీ, డిసిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిస్సింగ్, ఇతర నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులకు స్పందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ తెలిపారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది యొక్క పనితీరుని సిపి అభినందించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను నాటారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసీపీఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్సైలు భూమేష్, రమేష్ లు పాల్గోన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## బిజినెస్

# ఏఐ ఎఫెక్ట్.. ఒరాకిల్‌లో ఉద్యోగాల కోత..!




ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇప్పటికే టీసీఎస్, మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, మెటా వంటి పలు దిగ్గజ ఐటీ సంస్థలు పెద్ద మొత్తంలో ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే.తాజాగా అమెరికాకు చెందిన ప్రముఖ దిగ్గజ సాఫ్ట్‌వేర్ సంస్థ ఒరాకిల్ ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది. తన క్లౌడ్ విభాగంలో ఉన్నత స్థాయి ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని తొలగింపులు చేపట్టినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. ఏఐకి పెద్ద పీట వేస్తూ.. 500 బిలియన్ డాలర్ల నిధులు సమకూర్చుకునేందుకు వీలుగా సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే, ఎంత మంది ఉద్యోగులపై లేఆఫ్స్ ప్రభావం పడిందన్న విషయంపై మాత్రం క్లారిటీ లేదు. కాగా, అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఒరాకిల్ వంటి క్లౌడ్, డేటా సెంటర్ల దిగ్గజాలు ఏఐ మోడల్స్‌పై ఆధారపడటానికి ఎక్కువగా మొగ్గు చూపుతున్నాయి. ఈ క్రమంలో పెరుగుతున్న నిర్వహణ వ్యవయాలను నియంత్రించేందుకు వీలుగా ఉద్యోగుల తొలగింపు చేపడుతున్నాయి. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది దాదాపు 15 వేల మందిని తొలగించింది. ఇక అమెజాన్ 2022 నుంచి ఇప్పటి వరకూ 27 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించింది. రానున్న రోజుల్లో మరింత మందిని తొలగించేందుకు అమెజాన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప లాభాల్లో ముగిశాయి. రేపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అలాస్కాలో సమావేశం కానున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మార్కెట్లు మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. క్రితం సెషన్‌లో పోలిస్తే సెన్సెక్స్ 80,625.28 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలయ్యాయి. ఇంట్రాడేలో 80,489.86 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 80,751.18 పాయింట్లకు చేరింది. చివరకు 57.75 పాయింట్ల లాభంతో 80,597.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 11.95 పాయింట్ల లాభంతో 24,631.30 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.2 శాతం పతనం కాగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం తగ్గింది.ఈ వారంలో బీఎస్ఈ సెన్సెక్స్, నిఫ్టీ ఒక్కొక్కటి ఆరు వారాల వరుస నష్టాలను చవిచూశాయి.



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్టాక్ మార్కెట్లు మూతపడనున్నాయి. మళ్లీ సోమవారం యథావిధిగా కొనసాగనున్నాయి. విప్రో, ఎటర్నల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్ నిఫ్టీలో లాభపడ్డాయి. టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, హీరో మోటోకార్ప్, భారత్ ఎలక్ట్రానిక్స్ తదితర షేర్లు నష్టపోయాయి. మెటల్, చమురు, గ్యాస్ సూచీలు ఒక్కొక్కటి ఒక శాతం, రియాల్టీ, ఎఫ్ఎంసీజీ ఒక్కొక్కటి 0.5శాతం తగ్గాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీరంగాల షేర్లు ఒక్కొక్కటి 0.5 శాతం పెరిగాయి.ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు దాదాపు 10 శాతం పెరిగాయి. జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ షేర్లు 2.5శాతం పెరిగాయి. వెర్సెంట్ గ్రూప్‌లో 75 శాతం వాటాను కొనుగోలు చేసిన తర్వాత ఇన్ఫోసిస్ లాభపడింది. జూన్ త్రైమాసికంలో బలమైన ఆదాయాలపై ఎండ్యూరెన్స్ టెక్నాలజీస్ షేర్లు 3శాతం జెరిగాయి. ముత్తూట్ ఫైనాన్స్, క్రాఫ్ట్స్‌మన్ ఆటోమేషన్, విశాల్ మెగా మార్ట్, ఎటర్నల్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, అనుపమ్ రసాయన్, ఢిల్లీవరీ, ఎంఅండ్ఎం, అపోలో హాస్పిటల్స్, హ్యుందాయ్ మోటార్, సాయి లైఫ్ సైన్సెస్, టీవీఎస్ మోటార్, ఫోర్టిస్ హెల్త్‌కేర్ వంటి వంద కంటే ఎక్కువ స్టాక్‌లు బీఎస్ఈలో 52వారాల గరిష్టాన్ని తాకాయి.

# భారీగా మినిమమ్ బ్యాలెన్స్‌ను పెంచేసిన హెచ్‌డీఎఫ్‌సీ..!

ఇటీవల ఐసీఐసీఐ బ్యాంక్ భారీగా అకౌంట్ మినిమమ్ బ్యాలెన్స్ లిమిట్‌ను భారీగా పెంచేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సైతం అదే బాటలో నడుస్తున్నది. కొత్తగా తీయనున్న సేవింగ్ అకౌంట్ల కనీస బ్యాలెన్స్ పరిమితిని పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఆగస్టు ఒకటి నుంచి తెరిచిన ఖాతాలకు ఈ రూల్ వస్తుందని పేర్కొంది. బ్యాంక్ నిర్ణయం నేపథ్యంలో ఆగస్టు ఒకటి తర్వాత సేవింగ్ అకౌంట్ తెరిచిన ఖాతాదారులందరూ తప్పనిసరిగా నెలవారీ మినిమమ్ బ్యాలెన్స్‌ను రూ.25వేలు నిర్వహించాల్సి ఉంటుంది. ఖాతాలో తక్కువగా ఉంటే.. జరిమానా విధించనున్నది.గతంలో బ్యాంకు కనీస మినిమమ్ బ్యాలెన్స్ పరిమితి రూ.10వేలుగా ఉండేది. ఈ కొత్త నిబంధనలను అన్ని ప్రధాన మెట్రో నగరాలు, పట్టణాల్లో అమలు చేస్తున్నది. గతంలో తీసిన ఖాతాలపై ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొంది. ఇంతకు ముందు ఐసీఐసీఐ బ్యాంక్ కనీస బ్యాలెన్స్ పరిమితిని రూ.10వేల నుంచి రూ.50వేలకు పెంచిన





విషయం తెలిసిందే. అయితే, వెల్లువెత్తిన నిరసనల నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంక్‌కు వెనక్కి తగ్గింది. పరిమితిని రూ.15వేలకు తగ్గించింది. మరో వైపు తక్షణ చెల్లింపు సర్వీస్ ద్వారా ఆన్‌లైన్‌లో రూ. 25వేల కంటే ఎక్కువగా డబ్బులు బదిలీ చేస్తే ఫీజులు వసూలు చేయాలని ఎస్‌బీఐ నిర్ణయించింది. ఆగస్టు 15 నుంచి ఈ నిబంధన అమలులోకి రానున్నది. ప్రస్తుతం రూ.25వేల నుంచి రూ.లక్షల వరకు పంపితే రూ.2 వసూలు చేస్తుండగా.. రూ.2లక్షల వరకు పంపితే రూ.6.. రూ.2లక్షల నుంచి రూ.5లక్షల వరకు ట్రాన్స్‌ఫర్ చేస్తే రూ.10(జీఎస్టీ అదనం)గా వసూలు చేస్తున్నది.

## స్పోర్ట్స్

# పొలార్డ్ వారసుడిగా పూరన్.. సారథిగా మెప్పిస్తాడా..?

ఫ్రాంచైజీ క్రికెట్‌లో సిక్సర్ల మోత మోగించే నికోలస్ పూరన్ ఈసారి కెప్టెన్‌గా బరిలోకి దిగనున్నాడు. రేపటి నుంచి సొంతగడ్డపై ప్రారంభం కానున్న కరీబియన్ లీగ్‌లో ఈ చిచ్చరపిడుగు ట్రిన్‌బగో నైట్ రైడర్స్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. వెస్టిండీస్ దిగ్గజం కీరన్ పొలార్డ్ వారసుడిగా పూరన్‌ను ప్రకటిస్తూ ఫ్రాంచైజీ గురువారం వెల్లడించింది. ఈ సీజన్‌లో ట్రిన్‌బగోకు హెడ్‌కోచ్‌గా మాజీ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో సేవలందించనున్నాడు.తనకు ట్రిన్‌బగో నైట్ రైడర్స్ కెప్టెన్సీ ఇవ్వడంపై పూరన్ సంతోషం వ్యక్తం చేశాడు. నాయకుడిగా ఉండడం ట్రిన్‌బగో నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిధ్య వహించడం అనేది చాలా గొప్ప విషయం. ఈ ఫ్రాంచైజీ సారథిగా ఎంపికవ్వడాన్ని గౌరవంగా భావిస్తున్నాను. ఆటగాడిగా, కెప్టన్‌గా నా అత్యుత్తమ ప్రదర్శన చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. బ్రావో, పొలార్డ్ వారసత్వాన్ని కొనసాగించడం నిజంగా పెద్ద బాధ్యత.జట్టులో పొలార్డ్, నరైన్, రస్సెల్ వంటి



స్టార్లు ఉండడంతో నా పని తేలికవనుంది అని ఈ లెఫ్ట్ హ్యాండర్ వెల్లడించాడు. ఆగస్టు 15 నుంచి కరీబియన్ ప్రీమియర్ లీగ్ షురూ కానుంది. టిన్‌బగో జట్టు ఆగస్టు 17న సెయింట్ కిట్స్ నెవిస్ పేట్రియాట్స్‌తో తలపడనుంది. టీ20లు అంటేనే పూనకం వచ్చినట్టు చెలరేగే పూరన్ సీపీఎల్‌లో ఇప్పటివరకూ 152.27 స్ట్రయిక్ రేటుతో 2,447 రన్స్ బాదాడు. పీఎల్ 18వ సీజన్లో మెరుపు బ్యాటింగ్‌తో అలరించిన ఈ విధ్వంసక హిట్టర్ ఈసారి ట్రిన్‌బగోకు టైటిల్ అందిస్తాడా? లేదా? అనేది చూడాలి.

# నా ప్రియశిష్యుడు.. నేను కోచింగ్ ఇచ్చిన అత్యుత్తమ ఆటగాడు అతడే..!




భారత క్రికెట్‌లో తొలి వరల్డ్ కప్ హీరో అయిన రవి శాస్త్రి ఆపై కోచ్‌గా చెరగని ముద్ర వేశాడు. తన మార్గనిర్దేశనంలో జట్టును నంబర్ 1గా నిలిపాడీ వెటరన్ ప్లేయర్. ప్రస్తుతం కామెంటేటర్‌గా అభిమానులను రంజింపజేస్తున్న శాస్త్రి తన దగ్గర కోచింగ్ తీసుకున్న వాళ్లలో అత్యుత్తమ ఆటగాడి పేరును వెల్లడించాడు. అతడు ఎవరో కాదు.. విరాట్ కోహ్లీ. పరస్పర అవగాహనతో అద్భుతమైన ఫలితాలు రాబట్టిన వీరిద్దరిది నాలుగేళ్ల సావాసం. ఇంతకూ రవి శాస్త్రి రన్ మెషీన్ విరాట్‌నే ఎందుకు తన బెస్ట్ ఛాయిస్‌గా ఎంచుకున్నాడో తెలుసా..?'నేను జాతీయ జట్టుక కోచ్‌గా పనిచేసిన రోజుల్లో కోహ్లీ అసాధారణంగా కనిపించేవాడు. మైదానంలో చిరుతలా కదిలే అతడు ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించాలనుకుంటాడు. ముఖాముఖి ఎదురుపడినా ఏమాత్రం వెనక్కి తగ్గడు. మెరుగైన ప్రదర్శన చేసేందుకు చాలా కష్టపడతాడు. కానీ, చాలా చక్కని షాట్లతో అలరిస్తాడు' అని స్కై స్పోర్ట్స్ యూట్యూబ్ ఛానెల్లో శాస్త్రి తన డియరెస్ట్ ప్లేయర్ కోహ్లీపై ప్రశంసలు కురిపించాడు.'కెప్టెన్‌గా విరాట్ గొప్పగా రాణించడంలో రవి శాస్త్రి పాత్ర చాలానే ఉంది. అతడి సలహాలు, సూచనలతో ఆటగాడిగా, సారథిగా కోహ్లీ ఎదురులేని శక్తిగా అవతరించాడు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. 'కోహ్లీ అద్భుతమైన ప్లేయర్. మేమిద్దరం ఐదేళ్లలో జట్టును టెస్టుల్లో నంబర్ 1గా నిలిపాం. బ్యాటర్‌గా విరాట్ సాధించిన ఘనతలు చాలానే. ముఖ్యంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ పర్యటనలో విరాట్ ఆడిన తీరు.. ముందుండి జట్టును నడింపించిన విధానం వర్ణణాతీతం. అందుకే.. నేను కోచింగ్ ఇచ్చిన వాళ్లలో అత్యుత్తమ ఆటగాడిగా కోహ్లని ఎంపిక చేశాను. కెప్టెన్సీకి అవసరమైన అన్ని లక్షణాలు ఉన్నందునే ధోనీ వారసుడిగా విరాట్‌కు పగ్గాలు అప్పగించాలని నేను సూచించాను' అని శాస్త్రి వెల్లడించాడు. 2017 నుంచి 2021 వరకూ ఈ మాజీ ప్లేయర్ భారత జట్టుకు హెడ్‌కోచ్‌గా సేవలందించాడు.

# హద్దు మీరితే అంతేగా.. సఫారీ ఆల్‌రౌండర్‌కు షాకిచ్చిన ఐసీసీ..!

మైదానంలో హద్దు మీరి.. అపై అంతర్జాతీయ క్రికెట్ మండలి ఆగ్రహానికి గురయ్యే క్రికెటర్ల సంఖ్య ఈమధ్య ఎక్కువవుతోంది. ప్రత్యర్థి ఆటగాళ్ల పట్ల దురుసుగా ప్రవర్తించడం లేదంటే వికెట్ తీశాక కవ్వించేలా సంబురాలు చేసుకోవడం ద్వారా చిక్కుల్లో పడుతున్నారు ఆటగాళ్లు. తాజాగా దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ కార్బిన్ బాస్చ్ కూడా రిఫరీ, ఐసీసీ కోపానికి బలయ్యాడు. ఆస్ట్రేలియా బ్యాటర్‌ను ఔట్ చేశాక దురుసుగా సెండాఫ్ ఇవ్వడంతో అతడికి ఒక డీ మెరిట్ పాయింట్ విధించింది ఐసీసీ.కంగారూ గడ్డపై జరుగుతున్న మూడు టీ20ల సిరీస్‌లో దక్షిణాఫ్రికా సిరీస్ సమం చేసింది. మంగళవారం జరిగిన రెండో టీ20లో డెవాల్డ్ బ్రెవిస్ సూపర్ సెంచరీతో భారీ స్కోర్ చేసిన సఫారీ టీమ్.. తదుపరి ప్రత్యర్థిపై 53 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. ఈ మ్యాచ్ 17వ ఓవర్లో ఆసీస్ లోయర్ ఆర్డర్ బ్యాటర్ ద్వారుషీని ఔట్ చేసిన తర్వాత చేత్తో పెవిలియన్ దారి చూపిస్తూ అవేశంగా సంబురాలు




చేసుకున్నాడు బాస్చ్. అంతేకాదు అతడు అసభ్యకరంగా కొన్ని మాటలు కూడా అనడం వీడియోలో రికార్డు అయింది. సఫారీ పేసర్ తీరును తప్పుబట్టిన రిఫరీ ఐసీసీ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశాడు.మ్యాచ్ అనంతరం విచారణ సందర్భంగా బాస్చ్ తన నేరాన్ని అంగీకరించాడు. దాంతో, ఐసీసీ నియమావళిలోని ఆర్టికల్ 2.5 ప్రకారం అతడిక ఒక డీమెరిట్ పాయింట్‌తో సరిపుచ్చింది. మొదట బ్రెవిస్ శతకంతో జట్టుకు కొండంత స్కోర్ అందించగా.. 20 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసిన బాస్చ్ సఫారీ విజయంలో కీలకమయ్యాడు. యువ పేసర్ క్వెనా మఫాకా సైతం మూడేసీ వికెట్లతో ఆసీస్ పతనంలో భాగమయ్యాడు.

## కెరీర్‌లో సక్సెస్ అవ్వాలి అంటే గ్లామర్ షో తప్పదంటున్న చిట్టి..

### నెట్టింట రచ్చ చేస్తున్న ఫరియా పిక్స్

జాతిరత్నాలు సినిమాతో సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ ఫరియా అబ్దుల్లా. తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ భామ, తరువాత అదే జోరు కంటిన్యూ చేయలేకపోయారు.వరుసగా హీరోయిన్ ఛాన్స్‌లు రాకపోవటంతో గెస్ట్ రోల్స్, స్పెషల్ సాంగ్స్‌తో సరిపెట్టుకుంటున్నారు. సిల్వర్ స్క్రీన్ మీద సరైన బ్రేక్ రాకపోవటంతో సోషల్ మీడియాలో స్పీడు పెంచారు ఫరియా.గ్లామరస్ ఫోటోషూట్స్‌తో సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నారు. హాట్‌నెస్ ఓవర్‌లోడెడ్ అన్నట్టుగా అల్ట్రా గ్లామర్ పిక్స్ షేర్ చేసిన ఈ బ్యూటీ తరువాత ఆ ఫోటో షూట్ బీటీఎస్ వీడియోను కూడా తన సోషల్ మీడియా పేజ్‌లో పోస్ట్ చేశారు.ప్రజెంట్ ఫరియా ఫోటోషూట్ మేకింగ్ వీడియో టాప్‌లో ట్రెండ్ అవుతోంది. ఈ గ్లామర్ షో ఫరియా కెరీర్‌కు హెల్ప్ అవుతుందన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పటి వరకు ఈ బ్యూటీని చిట్టిగానే చూసిన మేకర్స్... ఇప్పుడు గ్లామరస్ రోల్స్‌కు కూడా కన్సిడర్ చేసే ఛాన్స్ కనిపిస్తోంది.ప్రజెంట్ ఒక్క తమిళ సినిమా మాత్రమే చేస్తున్న ఫరియా... త్వరలో టాలీవుడ్ స్క్రీన్ మీద బిజీ అవ్వాలనుకుంటున్నారు. అందుకే తన ఇమేజ్‌ను మార్చుకునేందుకు గట్టిగానే కష్టపడుతున్నారు. మరి ఈ ప్రయత్నాలు ఎంత వరకు వర్కవుట్ అవుతాయో చూడాలి.






## యువతను ఆకట్టుకునేలా 'ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు'

మాహిష్మతి ప్రొడక్షన్స్ పతాకంపై తోట రామకృష్ణ దర్శక నిర్మాతగా రూపొందిస్తున్న చిత్రం ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు. ఈ చిత్రంలో సిద్ధార్థ్ మీనన్, దిలీప్ హీరోలుగా నటిస్తుండగా.. రాశి సింగ్ హీరోయిన్‌గా నటిస్తుంది. కాలేజ్ నేపథ్యంలో సాగే ఈ ప్రేమకథ యువతను ఆకట్టుకునేలా ఉంటుందని చిత్ర బృందం తెలియజేసింది. ఈ చిత్రంలో రఘుబాబు, కశిరెడ్డి రాజ్‌కుమార్, వీర శంకర్, గౌతం రాజు, రాకెట్ రాఘవ, గుండు సుదర్శన్, రవితేజ, రజిత వంటి ప్రముఖ నటులు ముఖ్య పాత్రలు పోషించారు. సినిమా చిత్రీకరణ ఇప్పటికే పూర్తయింది, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌కు మంచి స్పందన లభించింది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు మోహిత్ రహమానియాక్ స్వరాలు అందిస్తున్నారు. ఆస్కార్ విజేత చంద్రబోస్, సుద్దాల అశోక్ తేజ, భాస్కరభట్ల వంటి ప్రముఖ గీత రచయితలు పాటలు రాశారు. శ్రీనివాసరాజు సినిమాటోగ్రఫీ, గన్ ఎడిటింగ్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. శరత్ వర్మ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.


పీఆర్‌ఓలు గణేష్, కుమార్.

## బ్లాక్ డ్రెస్‌లో కిక్కిచ్చిన ఇస్మార్ట్ బ్యూటీ..

### డ్యాన్స్‌తోను ఇరగదీసిందిగా..!



తెలుగు ఇండస్ట్రీలో తనదైన అందం, అభినయంతో గుర్తింపు తెచ్చుకున్న నభా నటేష్ ప్రస్తుతం మళ్లీ హీరోయిన్‌గా బిజీ అవ్వాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది. 2018లో సుధీర్ బాబు సరసన నటించిన 'నన్ను దోచుకుందువటే' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన నభా, ఆ సినిమాతో ఆశించినంత గుర్తింపు పొందలేకపోయినా 'ఇస్మార్ట్ శంకర్' ద్వారా తెలుగులో స్టార్‌డమ్ దక్కించుకుంది. పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ మాస్ ఎంటర్టైనర్‌లో నభా గ్లామర్ షోతో పాటు నటనలోనూ మెరిసింది. ఆ తర్వాత 'డిస్కో రాజా', 'అదుగో', 'సోలో బ్రతుకే సో బెటర్', 'అల్లుడు అదుర్స్', 'మ్యాస్ట్రో' వంటి సినిమాల్లో నటించినా అవి బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి.ఈ సమయంలోనే ఈ అమ్మడు రోడ్డు ప్రమాదానికి గురవ్వడంతో సినిమాలకు బ్రేక్ చెప్పాల్సి వచ్చింది. అయితే ఇప్పుడామె పూర్తిగా కోలుకొని మళ్లీ కెరీర్‌ను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పుడు నిఖిల్‌తో కలిసి ఓ సినిమాలో నటిస్తోంది. కానీ ప్రస్తుతం ఆ సినిమా తప్ప నభా చేతిలో కొత్త ప్రాజెక్ట్ లేదు. ఇటీవల నభా తన యాక్సిడెంట్, ఫిట్‌నెస్ జర్నీ గురించి ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది. "యాక్సిడెంట్ తర్వాత వర్కౌట్స్ చేయడం నా జీవితంలో ఒక భాగంగా మారిపోయింది. ఆ సమయంలోనే నా శరీరంపై మరింత అవగాహన పెరిగింది. మొబిలిటీ ఎక్సర్సైజ్‌లు, స్విమ్మింగ్, డ్యాన్సింగ్‌లో చాలా ఎంజాయ్ చేస్తున్నాను. యాక్సిడెంట్‌కి ముందు హీరోయిన్‌ని కాబట్టి ఏదోలా వర్కౌట్స్ చేసేదాన్ని. కానీ ఇప్పుడు ఆరోగ్యం, ఫిట్‌నెస్ పట్ల నా ఆలోచన పూర్తిగా మారిపోయింది" అని తెలిపింది.ఇప్పటికే సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫొటోషూట్‌లతో రచ్చ చేస్తున్న నభా, మళ్లీ దర్శక నిర్మాతల దృష్టిలో పడేందుకు తీవ్రంగా కష్టపడుతోందనే చెప్పాలి. తాజాగా నభా నటేష్ తన ఇన్‌స్టాలో ఓ వీడియో షేర్ చేసింది. ఇందులో బ్లాక్ డ్రెస్ ధరించి కేక పెట్టించే విధంగా కనిపించి అలరించింది. మళ్లీ ఈ వీడియోని రీ పోస్ట్ చేశాను.. ఎందుకంటే ఈ రోజు కూలీ డే అంటూ కామెంట్ పెట్టింది. వీడియోలో నభా తన లుక్‌తోనే కాకుండా డ్యాన్స్‌తోను మైమరిపించింది అని చెప్పాలి.





## తేజ సజ్జా మిరాయి సినిమాకు సూపర్ క్రేజ్..

### హిందీలో రిలీజ్ చేస్తుందెవరో తెలుసా..?

హనుమాన్ ఫేం తేజ సజ్జా సిల్వర్ స్క్రీన్‌పై మరోసారి మ్యాజిక్ చేసేందుకు మిరాయి సినిమాతో రాబోతున్నాడని తెలిసిందే. ఈ పాన్ ఇండియా అడ్వెంచరస్ సినిమాకు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు.ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్న నేపథ్యంలో ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే ప్రమోషన్స్ షురూ అయ్యాయి.ఈ చిత్రాన్ని తెలుగు, హిందీతోపాటు పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారని తెలిసిందే. కాగా ఈ మూవీకి సంబంధించి మేకర్స్ ఆసక్తికర అప్‌డేట్ అందించారు. మిరాయిని హిందీలో ఎవరు విడుదల చేస్తున్నారో తెలుసా..? పాపులర్ బీటౌన్ ప్రొడక్షన్ హౌజ్ కరణ్ జోహార్ కంపెనీ ధర్మ ప్రొడక్షన్స్ హిందీలో విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో సినిమాపై క్రేజ్ మరింత పెరగడమే కాదు.. థియేటర్ల సంఖ్య కూడా భారీగానే పెరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్టు తెలిసిపోతుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మేకర్స్ జెట్ స్పీడ్‌లో ప్రమోషన్స్ కొనసాగిస్తున్నారు. ప్రత్యేకంగా ఉత్తరాదిన ప్రమోషన్స్ జోరుగా కొనసాగుతున్నాయి.మిరాయి చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని వస్తున్న వార్తలపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

## మహేష్-రాజమౌళి సినిమాలో సరికొత్త టెక్నాలజీ.?




దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. SSMB29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మహేశ్ - రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ని ఈ ఏడాది నవంబర్‌లో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. గ్లోబ్ ట్రాటర్‌ని పరిచయం చేయబోతున్నట్లు తెలిపింది. అయితే ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఒక సాలిడ్ వార్త ప్రస్తుతం వైరల్‌గా మారింది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com